ఆక్రమణల తొలగింపు



శాతవాహన నగర్‌కాలనీలో ఆక్రమణలు తొలగిస్తున్న టౌన్‌ప్లానింగ్, అధికారులు, సిబ్బంది

భాగ్యనగర్‌కాలనీ: కూకట్‌పల్లి సర్కిల్ హైదర్‌నగర్ డివిజన్ హెచ్ఎంటీ శాతవాహననగర్ కాలనీలో బుధవారం టౌన్‌ప్లానింగ్ అధికారి సుస్మిత, కూకట్‌పల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నగేష్‌లు తమ సిబ్బందితో కలిసి రోడ్లపై ఉన్న ఆక్రమణలను తొలగించారు. శాతవాహననగర్ కాలనీలో రోడ్లపై వరకు వచ్చి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. దీంతో తరచూ ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ఇష్టానుసారంగా రోడ్లపైకి వచ్చి రోడ్లను ఆక్రమించి వ్యాపారం నిర్వహిస్తున్నారు. వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులకు గురి చేసే విధంగా వ్యవహరిస్తే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎస్సై చంద్రకాంత్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

9న గర్భిణులకు ఉచితంగా వైద్య పరీక్షలు

మోతీనగర్: మూసాపేట డివిజన్ పాండురంగనగర్‌లో నీలిమ ఆస్పత్రి ఆవరణలో ఈనెల 9వ తేదీన గర్భిణులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చైర్మన్ డాక్టర్ పి.శ్రీనివాసులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రముఖ గైనకాలజిస్టు డా. నీలిమ పర్యవేక్షణలో గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసమైన వారికి మందులు అందజేస్తారని పేర్కొనసారు.

గ్రౌండ్‌వాటర్.. డౌన్..

ఈ ఏడాది పడిపోయిన భూగర్భ జలాలు

- నగటున 1.78 మీటర్ల లోతుకు నీటిమట్టం
- అధికంగా ఎంసీపల్లిలో 11.80 మీటర్ల లోతుకు..
- నీటి పొదుపునకు ప్రజల్లో అవగాహనకు సిద్ధం
- గతేడాదితో పోలిస్తే 13 మండలాల్లో తగ్గుముఖం
- కేవలం మూడు మండలాల్లో నిలకడగా..

సాక్షి, మేడ్చల్ జిల్లా: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో భూగర్భ జలమట్టం గతేడాది జనవరి నెలతో పోల్చుకుంటే, ఈ ఏడాది జనవరిలో సగటున 1.78 మీటర్ల లోతుకు పడిపోయింది. జిల్లాలో 13 మండలాల్లో నీటి మట్టం తగ్గుముఖం పట్టింది. పెరుగుతున్న ఎండల నేపథ్యంలో జిల్లా భూగర్భ జలశాఖ నీటి వృథాను అరికట్టేందుకు.. అవసరాలకు తగినట్లుగా వినియోగించుకోవాలని నీటి పొదుపుపై అవగాహనకు చర్యలకు సిద్ధమవుతోంది. రానున్న మూడు నెలల్లో ఎండలు తీవ్రతరం కానుండటంతో నీటి పొదుపు చాలా అవసరమని పేర్కొంటోంది. ఇంటి ఆవరణలో పడిన వర్షపు నీరు వృథాగా పోకుండా.. ఇంట్లోనే ఇంకించుకునే విధంగా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని జిల్లా భూగర్భ జలశాఖ అధికారి రేవతి పేర్కొంటున్నారు. రైతన్నలు కూడా తమ పొలాల్లో నీటి కుంటలు ఏర్పాటు చేసుకోవాలని కోరుతున్నారు. అధిక వ్యయం ఉన్న పంటలు కాకుండా పంటల మార్పిడికి రైతులు సిద్ధం కావాలని భూగర్భ జలశాఖ పేర్కొంటోంది. ఎండిపోయిన బోరు బావులను రీచార్జి బావులుగా మార్చుకోవాల్సిన ఆవశ్యకతపై దృష్టి సారించాల్సి అవసరం ఉందంటోంది.

13 మండలాల్లో జలం తగ్గినా..

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో గతేడాది జనవరి మాసంతో భూగర్భ జలమట్టాన్ని సరిపోల్చుకుంటే జిల్లాలో సగటున 1.78 మీటర్ల లోతుకు జలమట్టం పడిపోయింది. జిల్లాలో మండలాల వారీగా భూగర్భ జల మట్టాన్ని పరిశీలిస్తే 13 మండలాల్లో లోతుకు పడిపోగా, మిగతా 2 మండలాల్లో నిలకడగా నీటి మట్టం ఉన్నట్లు భూగర్భ జల శాఖ రికార్డులు పేర్కొంటున్నాయి. మూడుచింతలపల్లి మండలంలో అత్యధికంగా 11.80మీటర్ల లోతుకు భూగర్భ జలమట్టం పడిపోయింది. అలాగే, అల్వాల్ మండలంలో 2.59 మీటర్లు, కుత్బుల్లాపూర్ మండలంలో 2.28 మీటర్లు, మేడ్చల్ మండలంలో 2.10 మీటర్లు, బాలానగర్ మండలంలో 1.62 మీటర్లు, మల్కాజిగిరి మండలంలో 1.89 మీటర్లు, బాచుపల్లిలో 0.57 మీటర్లు, శామీర్‌పేటలో 0.46 మీటర్లు, ఘట్‌కేసర్‌లో 0.84 మీటర్లు, కీసరలో 0.68 మీటర్లు, కాప్రాలో 0.06 మీటర్లు, కూకట్‌పల్లిలో 0.67 మీటర్లు, మేడిపల్లి మండలంలో 0.56 మీటర్ల లోతుకు భూగర్భ జలమట్టం(జలాలు) పడిపోయాయి.

నీటిని వృథా చేయకుండా..

ఈ 13 మండలాల ప్రజలు నీటి వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, నీటిని వృథా చేయకుండా వాడుకోవాలని జిల్లా భూగర్భ జలశాఖ విస్తృతంగా ప్రచారం చేస్తోంది. మండుతున్న ఎండల నేపథ్యంలో రానున్న(మార్చి, ఏప్రిల్, మే, జూన్) మాసాల్లో నీటి పొదుపుపై ప్రజలు, ముఖ్యంగా మహిళలు ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు. జిల్లాలోని మరో 2 మండలాల్లో మాత్రం భూగర్భ జలమట్టం నిలకడగా ఉంది. ఉప్పల్ మండలంలో గతేడాది(2023) జనవరిలో నెలతో సరిపోల్చుకుంటే.. ఈ ఏడాది(2024) జనవరిలో 5.42 మీటర్ల భూగర్భ జలమట్టం పెరిగింది. దుండిగల్ గండిమైసమ్మ మండలంలో 0.02 మీటర్ల భూగర్భ జలమట్టం పెరిగింది. అయినప్పటికీ.., మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకుని నీటి పొదుపును పాటించాలని భూగర్భ జల శాఖ జిల్లా ప్రజలను కోరుతోంది.



భూగర్భ జల మట్టాన్ని లెక్కిస్తున్న ఉద్యోగులు

యానిమల్ కేర్ సెంటర్ సందర్శన



ఎల్లమ్మబండలోని యానిమల్ కేర్ సెంటర్‌ను సందర్శిస్తున్న ఎమ్మెల్యే

ఆల్విన్‌కాలనీ: ఎల్లమ్మబండలోని యానిమల్ కేర్ సెంటర్‌ను బుధవారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సందర్శించారు. వీధి కుక్కల కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ప్రక్రియ, యానిమల్ కేర్ సెంటర్ విధి విధానాల గురించి సిబ్బందితో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ... ఈ యానిమల్ కేర్ సెంటర్‌లో కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసి వాటిని వేర్వేరు కెనాల్స్‌లో పెట్టి నాలుగైదు రోజుల అబ్జర్వేషన్‌లో ఉంచి వదిలి పెడుతున్నాని తెలిపారు. యానిమల్ కేర్ సెంటర్‌ను పరిశుభ్రమైన వాతావరణంలో నిర్వహిస్తున్న సిబ్బందిని అభినందించారు. ఇటీవల వీధి కుక్కల వల్ల జరిగిన దురదృష్టకర సంఘటనలను దృష్టిలో పెట్టుకొని సిబ్బంది మరింత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు కాశీనాథ్‌యాదవ్, శివరాజ్ గౌడ్, యానిమల్ కేర్ సెంటర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేయాలి



సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్

ఓల్డ్ బోయిన్‌పల్లి: డివిజన్ పరిధిలోని గంగపుత్ర సంఘం ప్రాంతంలో బుధవారం కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న రూ.60లక్షల పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. డ్రైనేజీలు, రోడ్లు, విద్యుత్ పనులను పరిష్కారించి ప్రజలకు సమస్యలు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ అరవింద్‌రావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, వాటర్ వర్క్స్ మేనేజర్ తేజతో పాటు గంగపుత్ర సంఘం అధ్యక్షుడు జనార్దన్, బస్తీవాసులు అశోక్, భిక్షపతి, దానయ్య, పెంటయ్య, శివరాజు, సత్యనారాయణ, నర్సింగ్‌రావు, కొండమ్మ నాయకులు మల్లేష్‌యాదవ్, చందుయాదవ్, బుర్రి యాదగిరి, కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటికను కబ్జా చేస్తే చర్యలు తీసుకుంటాం



ఎల్లమ్మబండలోని శ్మశానవాటికలో కబ్జా జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ అంబేద్కర్‌నగర్‌లోని హిందూ శ్మశానవాటికలో కొందరు కబ్జాదారులు రేకులతో ఫినిషింగ్ వేసి శ్మశానవాటిక స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారు. విషయం తెలుసుకున్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌తో కలిసి శ్మశానవాటికను బుధవారం పరిశీలించి అక్రమంగా నిర్మిస్తున్న ఫినిషింగ్‌ను వెంటనే తొలగించాలని సంబంధిత పోలీస్, అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కబ్జాదారులు ఎవరైనా సరే ఉపేక్షించేది లేదనినారు. వారిని చట్టపరంగా శిక్షించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో ఇదే శ్మశానవాటికలో సౌకర్యాలు కల్పించడానికి పునాదిరాయి వేసి శంకుస్థాపన చేశామన్నారు. త్వరలో శ్మశానవాటికకు ప్రహరీ,అంతర్గత రోడ్లు, వాకింగ్ ట్రాక్‌తో పాటు శ్మశానవాటికలో మొక్కలను పెంచి ఉద్యానవనం ఏర్పాటు చేస్తామన్నారు.

యానిమల్ కేర్ సెంటర్ సందర్శన

ఆల్విన్‌కాలనీ: ఎల్లమ్మబండలోని యానిమల్ కేర్ సెంటర్‌ను బుధవారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సందర్శించారు. వీధి కుక్కల కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ప్రక్రియ, యానిమల్ కేర్ సెంటర్ విధి విధానాల గురించి సిబ్బందితో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ... ఈ యానిమల్ కేర్ సెంటర్‌లో కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసి వాటిని వేర్వేరు కెనాల్స్‌లో పెట్టి నాలుగైదు రోజుల అబ్జర్వేషన్‌లో ఉంచి వదిలి పెడుతున్నాని తెలిపారు. యానిమల్ కేర్ సెంటర్‌ను పరిశుభ్రమైన వాతావరణంలో నిర్వహిస్తున్న సిబ్బందిని అభినందించారు. ఇటీవల వీధి కుక్కల వల్ల జరిగిన దురదృష్టకర సంఘటనలను దృష్టిలో పెట్టుకొని సిబ్బంది మరింత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు కాశీనాథ్‌యాదవ్, శివరాజ్ గౌడ్, యానిమల్ కేర్ సెంటర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఎల్లమ్మబండలోని యానిమల్ కేర్ సెంటర్‌ను సందర్శిస్తున్న ఎమ్మెల్యే

భారత్‌బంద్ పోస్టర్ ఆవిష్కరణ

కూకట్‌పల్లి: దేశవ్యాప్త కార్మిక సమ్మె, భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎం.శంకర్ పిలుపునిచ్చారు. బుధవారం కూకట్‌పల్లి రామాలయం కమాన్ ఆటో స్టాండ్ వద్ద శంకర్ పాల్గొని భారత్‌బంద్ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈనెల 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రాములు, అర్జున్, మధు, మోజెస్, ముఖలింగం తదితరులు పాల్గొన్నారు.

9 నుంచి సుందరకాండ పారాయణం

మోతీనగర్: మోతీనగర్‌లోని శ్రీశృంగేరి శారద శంకరమఠంలో ఈనెల 9, 10వ తేదీల్లో గ్రామీణ కళాజ్యోతి అవార్డు గ్రహీత వి. వేణుగోపాల్ సుందరకాండ పారాయణం చేస్తారని సీఎస్ఆర్ మూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు సుందరకాండ పారాయణం ఉంటుందని భక్తులు పాల్గొనాలని కోరారు.

మసీదుల పరిసరాల్లో పరిశుభ్రత



మసీదుల వద్ద పరిసరాలను శుభ్రం చేయిస్తున్న కార్పొరేటర్ సబిహా బేగం

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ సఫ్దార్‌నగర్‌లో బుధవారం మిరాజ్ పర్వదినాన్ని పురస్కరించుకొని కార్పొరేటర్ సబిహాబేగం మసీదుల పరిసరాలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో 22 మసీదులు ఉన్నాయని అక్కడి పరిసరాలను శుభ్రం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అబ్దుల్ హమీద్, షఫీ, అబ్దుల్ సలీం, బాబా, మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, ప్రధాన కార్యదర్శి ముత్యాల దుర్గ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



ముంబై జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న ఏబీవీపీ నాయకులు

కూకట్‌పల్లి: ఎన్నో పోరాటాలు.. మరెన్నో ఉద్యమాలతో తెచ్చుకున్న తెలంగాణలో విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు అందని ద్రాక్షగానే మిగిలిపోయిందని ఏబీవీపీ నాయకులు అన్నారు. ప్రభుత్వాలు మారినా విద్యార్థుల జీవితాలు మారటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని పెండింగ్‌లో ఉన్న రూ.5300 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా బుధవారం ముంబై జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి విభాగ్ కన్వీనర్ శ్రీనాథ్, జిల్లా కన్వీనర్ ప్రతీక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవన్, భరత్, ఎస్ఎఫ్‌డీ కన్వీనర్ గోపాల్, నగర సంయుక్త కార్యదర్శి ఆయుష్, నిఖిల్, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర కార్మిక విభాగం మహిళా అధ్యక్షురాలు శారద రాజీనామా



శారద

మూసాపేట: బీఆర్ఎస్ రాష్ట్ర కార్మిక విభాగం మహిళా అధ్యక్షురాలు శారద పార్టీకి రాజీనామా చేసి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉద్యమంలో చురుగ్గా పాల్గొని అనేక పోరాటాలు చేశానని తెలిపారు. యూనియన్ నాయకురాలిగా పనిచేసి శ్రమశక్తి అవార్డు తీసుకున్నారు. పార్టీలో ఎన్నో అవమానాలు జరిగినా.. కార్మికులకు అన్యాయం జరిగినా.. పార్టీలో ఉన్నానని.. జలమండలి కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల పట్ల కార్మిక నాయకులు ప్రవర్తించిన విధానం పట్ల మనస్థాపానికి గురై పార్టీకి రాజీనామా చేశానని తెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కార్మికులను కడుపులో పెట్టుకొని చూసుకుంటామని తెలిపారన్నారు. వారికి తగిన న్యాయం చేస్తామని చెప్పడంతో కార్మికులంతా రేవంత్ రెడ్డి పక్షాన చేరడంతో తాను కూడా కాంగ్రెస్ పార్టీలో చేరడానికి అంగీకరిస్తున్నానని తెలిపారు. అందుకే బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు.

సంక్షేమ సంఘాలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



నూతన సంక్షేమ సంఘం నాయకులను సన్మానిస్తున్న కాంగ్రెస్ నేత శేరి సతీష్‌రెడ్డి

మూసాపేట: ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ప్రభాకర్‌రెడ్డి నగర్, రామ్‌రెడ్డినగర్, మసీదు గడ్డకు అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా అబ్దుల్ బాకీ, సెక్రటరీగా దత్తు ముదిరాజ్, సీనియర్ సభ్యుడిగా రామ్‌రెడ్డిలు బుధవారం కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా గెలిచిన అసోసియేషన్ నాయకులను ఆయన శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ.. సంక్షేమ సంఘాల ప్రతినిధులు స్థానిక సమస్యల పరిష్కారానికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బసిరెడ్డి బ్రహ్మానందారెడ్డి, అరవింద్‌రెడ్డి, కొమ్ము బాబు, మోయిజ్, నాగమల్లి తదితరులు పాల్గొన్నారు.

పోలీసు సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

రాయదుర్గం: పోలీసు సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సైబరాబాద్ డీసీపీ (క్రైమ్స్) కొత్తపల్లి నర్సింహ సూచించారు. గచ్చిబౌలిలోని సైబరాబాద్ కమిషనరేట్‌లోని సీటీసీ కార్యాలయంలో మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ప్రత్యేక మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ పోలీసు సిబ్బంది ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలను విధిగా చేయించుకోవాలని సూచించారు. 1022 హోంగార్డులు, సిబ్బందికి పలు వైద్య పరీక్షలను నిర్వహించారు. మెడికవర్ ఆస్పత్రి కార్డియాలజీ, జనరల్ ఫిజీషియన్, ఆర్థోపెడిక్ డాక్టర్లు పరీక్షలు చేశారు. కార్యక్రమంలో మెడికవర్ ఆస్పత్రి డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్ డాక్టర్ దుర్గేష్ శివ, సీటీసీ డాక్టర్లు సరిత, సుకుమార్, అదపు డీసీపీ రవిచందన్‌రెడ్డి, ఏసీపీ హోంగార్డ్స్ కృష్ణ, పోలీసు అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

మతిస్థిమితం సరిగ్గా లేని యువతిని సఖి కేంద్రానికి తరలింపు



మతిస్థిమితం లేని యువతిని సఖీ కేంద్రానికి తరలించిన నిర్వాహకులు

మోతీనగర్: మతిస్థిమితం సరిగ్గా లేని ఓ యువతిని మేడ్చల్ సఖీ కేంద్రానికి తరలించిన సంఘటన మోతీనగర్‌లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం తెల్లవారుజామున సుమారు 5.30గంటల ప్రాంతంలో మోతీనగర్ ప్రధాన రోడ్డులో ఓ మతిస్థిమితం లేని యువతి అటు ఇటు తిరుగుతూ కనిపించింది. అక్కడే పేపర్ షాపు నిర్వహిస్తున్న టింగిల్కర్ నాగేశ్వరరావు ఆమెకు అల్పాహారం, టీ ఇప్పించి వివరాలు అడిగారు. ఆమె రాజోలు, నర్సాపురం నుంచి వచ్చానని పొంతన లేని సమాధానాలు చెప్పింది. ఆమె సోదరి ఫోన్ నంబర్ సేకరించి ఆమెకు ఫోన్ చేయగా ఏడేళ్ల క్రితం ఆమెకు ప్రేమ వివాహం జరిగిందని, ఆమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపింది. ఆమె భర్త చూసుకోక పోవటంతో మితిస్థిమితం కోల్పోయిందని తెలిపింది. వెంటనే మేడ్చల్ జిల్లా సఖీ కేంద్రానికి సమాచారం అందించారు. వారి వచ్చే వరకు ఆమెను షాప్‌లో కూర్చోబెట్టి సఖీ కేంద్రం నిర్వాహకులు రాగానే వారికి అప్పజెప్పారు. దీంతో నాగేశ్వరరావును స్థానికులు అభినందించారు.

గుర్తుతెలియని వృద్ధుడు మృతి



మూసాపేట: గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెందిన ఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై ప్రేమ్‌సాగర్ తెలిపిన వివరాల ప్రకారం.. కైత్లాపూర్ ఫ్లై ఓవర్ వద్ద గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం లభించిందన్నారు. మృతుడి శరీరంపై ఎటువంటి గాయాలు లేవని తెలిపారు. ఎటువంటి ఆచూకీ లభించలేదు. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

డ్రగ్ ఫ్రీ హైదరాబాద్‌కు సహకరించాలి

మాదాపూర్ డీసీపీ డాక్టర్ వినీత్

గచ్చిబౌలి: స్టార్ హోటళ్లలో డ్రగ్స్‌కు అనుమతి ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మాదాపూర్ డీసీపీ డాక్టర్ వినీత్ స్పష్టం చేశారు. మాదాపూర్ జోన్ పరిధిలోని స్టార్ హోటళ్ల నిర్వాహకులు, యజమానులతో ఆయన బుధవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న డ్రగ్ ఫ్రీ తెలంగాణ, డ్రగ్ ఫ్రీ హైదరాబాద్‌కు ప్రతి ఒక్కరూ విధిగా సహకరించాలని కోరారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి డ్రగ్స్‌కు అనుమతిస్తే ఎండీపీఎస్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్టార్ హోటళ్లలో మైనర్లకు మద్యం విక్రయించరాదని, ఇవ్వరాదని సూచించారు. ప్రైవేటు పార్టీలకు అనుమతించే సమయంలో డ్రగ్స్ లేకుండా పార్టీలు జరిగే చూడాలని, అయినప్పటికీ డ్రగ్స్ వినియోగించినట్లు సమాచారం వస్తే వినియోగించిన, సరఫరా చేసిన హోటల్‌పై కూడా చర్యలు తీసుకోవడానికి వెనుకాడమని హెచ్చరించారు. సమావేశంలో మాదాపూర్ ఏడీసీపీ నర్సింహ్మారెడ్డి, ఇన్‌స్పెక్టర్ జేమ్స్‌బాబు పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ఆల్విన్‌కాలనీ: ఎల్లమ్మబండ, ఎన్‌టీఆర్‌నగర్‌లోని శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయం రెండో వార్షికోత్సవం వైభవంగా జరిగి. బుధవారం మూలమంత్ర హోమం, 108 కలశాలతో స్వామివారికి రుద్రాభిషేకం, పుష్పార్చన, మహా మంగళహారతి, ప్రసాద వితరణ కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. ఈ పూజలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

తేనెటీగల పెంపకంపై అవగాహన

పటాన్‌చెరు టౌన్: తేనెటీగల జాతి అంతరించిపోతే మానవ మనుగడకు ప్రమాదమని జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ సహాయ ఆచార్యులు డాక్టర్ సునీత అన్నారు. తేనెటీగల సాగు.. దాని ఉపయోగాలు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ సహాయ ఆచార్యురాలు డాక్టర్ సునీత ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు తేనెటీగల పెంపకంపై అవగాహన కల్పించారు.అనంతరం ప్రిన్సిపల్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... పర్యావరణ అనుకూల వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. తేనెటీగల పెంపకంలో వెలువడే మైనం, ప్రోపోలిస్ యొక్క ఆదాయ వనరుల అవకాశాలను కార్యక్రమ నిర్వహణకర్త వీరేందర్ విద్యార్థులకు వివరించారు. తక్కువ వ్యవధి, పెట్టుబడితో తేనెటీగల పెంపకం చేపట్టవచ్చని వైస్ ప్రిన్సిపాల్ అల్లం రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులు డాక్టర్ ఉదయ్, డాక్టర్ స్నేహలత, కళాశాల ఆచార్యులు డాక్టర్ రాజిరెడ్డి, రాధిక, కృష్ణ, రవీందర్, హరిత, జానయ్య, స్వప్న, డాక్టర్ భగ్గు పాల్గొన్నారు.

రమాబాయి అంబేడ్కర్ సేవలు మరువలేనివి

ఘనంగా రమాబాయి జయంతి వేడుకలు



రమాబాయి అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కర్క పెంటయ్య, నాగరాజు తదితరులు

మూసాపేట: ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కర్క నాగరాజు ఆధ్వర్యంలో బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ సతీమణి రమాబాయి అంబేడ్కర్ జయంతిని మూసాపేట గూడ్స్‌షెడ్ రోడ్డు అంబేడ్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర దళిత నాయకులు కర్క పెంటయ్య విచ్చేసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేడ్కర్ ఇంత పెద్దస్థాయికి ఎదగడానికి రమాబాయి అంబేడ్కర్ కారణమన్నారు. బాబా సాహెబ్ విదేశాల్లో చదువుతున్న సమయంలో రమాబాయి ఎన్నో కష్టాలతో కుటుంబ భారాన్ని మోసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శారదా రెడ్డి, అంబేడ్కర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కర్క డాకయ్య, బీసీ నాయకులు బాశెట్టి నర్సింగరావు, కర్క నర్సయ్య, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కర్క నిఖిల్, కర్క చిన్నసాయి, సదా మహేష్, జగన్, గోపాల్, నర్సింగ్, ఖాన్, భాషా, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

దళిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో..

కూకట్‌పల్లి: రమాబాయి అంబేడ్కర్ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి వై జంక్షన్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద దళిత ఐక్య వేదిక అధ్యక్షులు యడ్ల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి యడ్ల సత్యనారాయణలు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక సభ్యులు కర్క పెంటయ్య, మాజీ అధ్యక్షుడు నపారి చంద్రశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ యడ్ల కవిత, ఉపాధ్యక్షుడు ఇనుగంటి రాజు, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి సుధ, తలారి రాము, లలిత, ఎం. ప్రభాకర్, శారద, కోటేశ్వరరావు, జి. పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి వై జంక్షన్‌లో నివాళులర్పిస్తున్న దళిత ఐక్యవేదిక నాయకులు



గూడ్స్ షెడ్ రోడ్డులో నివాళులర్పిస్తున్న పాతపల్లి శివశంకర్, తదితరులు